ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నీలకంటేశ్వర యాదవ్

విశాలాంధ్ర-రాజాం : ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా విజయనగరం జిల్లా రాజాంకు చెందిన ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె ఇస్కఫ్ 20వ రాష్ట్ర మహాసభలు ఆదివారం ముగింపు సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక అయ్యారు. నూతన అధ్యక్షుడుగా ఎస్ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిలు సనపల నరసింహులు, ఎస్ శ్రీధర్ రావులు కోశాధికారిగా సత్యాంజనేయులు ఎన్నికయ్యారు. వారితోపాటు 55 కౌన్సిల్ సభ్యులు, నూతన కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎంపికపై సన్నిహితులు నీలకంతేశ్వర యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

పేదలకు ఇల్లు, స్థలాలను ఇవ్వాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు డిమాండ్

విశాలాంధ్ర-బాడంగి : మండలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మూడు సెంట్లు తో కూడిన ఇల్లు స్థలాలను ప్రభుత్వం సకాలంలో ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు డిమాండ్ చేశారు. స్థానిక తహసిల్దార్ సుధాకర్ సోమవారం పలు గ్రామాల లబ్ధిదారులతో దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో చాలామంది నిరుపేదలు ఇల్లు లేకుండా నివసిస్తున్నారని అన్నారు. వారందరికీ మూడు సెంట్లు ఇల్లు స్థలం ఇవ్వడం తోపటు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.

నివాస ఇళ్లను పోల్చడం తగదు : ఉండి నియోజవర్గంలో నిరుపేదలైన సుమారు 200 ఇల్లును కూల్చివేయడం కూటమి ప్రభుత్వంకు తగదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు విమర్శించారు. అంతేకాకుండా ఈ విషయంపై మాట్లాడడానికి వెళ్లిన కామ్రేడ్ శ్రీనివాస పై ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు దుర్భాషలు ఆడడం సరైన ప్రక్రియ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గం మైన పిఠాపురంలో కూడా దళితులపై గ్రామ బహిష్కరణ చేసినవారికి సరైన న్యాయం కూటమి ప్రభుత్వం చేపట్టలేదని విమర్శించారు. నిరుపేదలకు దళితులకు అండగా ఉంటామని పాలకులు ప్రగల్భాలు పలకడమే తప్ప ఆచరణలో కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పన్న, నియోజవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి భోగి ప్రభాకర్ రావు, కండి రాజుతో పాటుగా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యం

- పురుగుల మందు డబ్బాలతో విద్యుత్ ఉద్యోగుల ఆందోళన
- అడ్డుకున్న వైసిపి నాయకులు
- రామలింగాపురం సబ్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి

విశాలాంధ్ర-చీపురుపల్లి : తమను ఉద్యోగాల నుండి తొలగిస్తే కుటుంబాలతో వీధిన పడి బ్రతకలేక ఆత్మహత్యలే శరణ్యం అంటూ చీపురుపల్లి మండలం రామలింగాపురం పరిధిలోగల 33 కెవి సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లు సోమవారం నాడు పురుగుల మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఏడాదికాలంగా జీతాలు చెల్లించకుండా సంబంధిత అధికారులు తమ బ్రతుకులతో ఆటలాడుకుంటున్నారంటూ సదరు ఉద్యోగులు ఎస్, సురేష్ కుమార్, ఆర్ సతీష్ ,ఎం బాలాజీ ,పి సూర్యనారాయణ, అనే షిఫ్ట్ ఆపరేటర్లు ఆందోళనకు దిగడంతో సబ్‌స్టేషన్ పరిధిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి సమాచారం తెలుసుకున్న స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి ఆనందం వలి రెడ్డి శ్రీనివాసరావు మీసాల వరహాల నాయుడు తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు భరోసాగా నిలిచారు. సంబంధిత ఉన్నత అధికారులను సంఘటన స్థలానికి రప్పించి ఇరువర్గాల మధ్య చర్చలు జరపడంతో సంఘటన సద్దుమణిగింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో చీపురుపల్లి మండలం రామలింగాపురం వద్ద 33 కెవి సబ్ స్టేషన్ లో విశాఖపట్నం కు చెందిన సాయి మణికంఠ అనే ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులుగా ఈ నలుగురు నియమితులయ్యారు. సదరు నలుగురు ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. గత ఏడాది కాలముగా వీరికి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబాలతో తామెలాగ జీవించాలి అంటూ అధికారులకు మొరపెట్టుకున్నారు. సదరు కాంట్రాక్టర్ కూడా ఫిర్యాదు చేయడంతో తన పరిధిలో ఉన్న ప్రతి సబ్ స్టేషన్ లో గల షిఫ్ట్ ఆపరేటర్లకు అందజేస్తున్న జీతాల బిల్లులతో పాటు మీకు కూడా బిల్లులు పెడుతున్నామని సమాధానం చెబుతున్నారు తప్ప జీతాలు చెల్లించడం లేదంటూ ఉద్యోగులు వాపోయారు. తమ సమస్యలపై జిల్లా కార్మిక అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ జీతాలు అందుక పోవడంతో తాము దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయని ఉద్యోగులు వాపోయారు. అంతేకాకుండా తమకు జీతాలు చెల్లించకుండా వేధిస్తుండడంతో పాటు ఉద్యోగాల నుంచి కూడా తొలగిస్తామంటూ ఊహాగానాలు వె లువతడంతో ఉపాధి కోల్పోతున్న తమకు చావే శరణ్యం అంటూ పురుగుల మందు డబ్బాలతో నిరసనకు దిగారు. సబ్ స్టేషన్ వద్ద నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నతాధికారులను రప్పించి అధికారులకు కార్మికులకు మధ్య చర్చలు జరిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఏడి ,రమణ, ఏఈ, సూర్య ప్రభాకర్, తదితరులు కార్మికుల వినతులను సేకరించి ఉన్న అధికారులకు నివేదికను సమర్పించి చర్యలు తీసుకుంటామంటూ కార్మికులతోను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతోనూ చర్చలు జరిపారు. అనంతరం వారు వెనుతిరగడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు మద్దతుగా రామలింగాపురం పుర్రె వలస తదితర గ్రామాల ప్రజలు కూడా మద్దతుగా నిలిచారు.

సబ్ జైల్‌ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఉత్తర్వులు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.భబిత ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న బిహెచ్ వి.లక్ష్మికుమారి విజయనగరం సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి, వారికీ పలు చట్టాలపై అవగాహన కల్పించారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గురించి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన కఠినమైన చర్యలు ఉంటాయని తెలపారు.ఆ విషయల పై జైలు సూపర్డెంట్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసారు. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని,వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అలాటివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించి నిత్యవసర వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలపారు.

అక్రమ కలప రవాణాకు అడ్డుకట్ట వేసేది ఎవరు?

పట్టించుకోని ఎస్.కోట ఫారెస్ట్ అధికారులు

విశాలాంధ్ర-శృంగరపుకోట : మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ కలప జోరుగా రవాణా జరుగుతున్న దీనికి కళ్లెం వేసే అధికారులు ఎక్కడున్నారు అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. మండల పరిధిలో అక్రమ కలప రవాణాకు తాటిపూడి- కృష్ణాపురం ప్రధాన రహదారి మారింది అని చెప్పవచ్చు. రాత్రి పగలు తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఎడ్ల బళ్ళు పై చాటుమాటుగా అప్పుడు జరిగేది. ఇప్పుడు అక్రమ కలప రవాణాకు పంథా మార్చి ఎదొచ్చుగా ట్రాక్టర్లో అక్రమ రవాణా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో అధికంగా తాటిపూడి మీదుగా కృష్ణాపురం రహదారిలో ఈ అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తుంది ఈ రహదారిలో అటవీశాఖ అధికారులు మెగా లేకపోవడంతో అక్రమ కలప రవాణాకు అడ్డాగా మారింది. ఈ రహదారి ద్వారా రవాణా చేసే ఎస్ కోట జామి విజయనగరం జిల్లాలలో వివిధ సామిల్లులకు సులభంగా తరలిస్తూ లక్షల్లో ఆదాయము గడిస్తున్నట్లు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వాల్టా చట్ట ప్రకారం చెట్టు కొట్టినప్పుడు మొక్క నాటాలి అందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉన్నా కనీసం ఇటువంటి అనుమతులు తీసుకోకుండా భారీ వృక్షాల సైతం కోతకు గురవుతున్నాయి. ముఖ్యంగా తాటిపూడి ఎలా సేయం పక్కన గంటి కొండా ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో విలువైన టేకు చెట్లు ఉన్నాయి. ఈ అక్రమంగా కలప దారులు ఈ టేకు చెట్టులను కూడా కోత గురి చేస్తున్నట్లు అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి అర్థమవుతుంది. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు నిద్ర మేల్కొని గంటి కొండా అటవీ సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందినీ పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న సామిల్లు లో కలప రిజిస్టర్లో తనిఖీ చేస్తే మీరు బండారం బయటపడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతశాఖ అధికారులు దృష్టిసారించి మండలంలో అక్రమ కలప నిరోధానికి కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆర్థిక సహాయాన్ని రెట్టింపు చేయడం ఆనందదాయకం : ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర విజయనగరం ఫోర్ట్ : విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి విగ్రహం పెద్ద చెరువులో లభించడం విశేషమని, ఎంతో వైభవోపేతంగా జరిగే సిరిమానోత్సవంలో మత్స్యకారులు జాలరి వలతో దర్శనమివ్వడం సంప్రదాయం అని, అటువంటి మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయాన్ని రూ.20,000/- లకు రెట్టింపు చేయడం జరిగిందని, అందుకోసం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో నిర్వహించిన మత్స్యకార సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల ను విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి రాజు తెలిపారు. అందులో భాగంగా సోమవారం విజయనగరం జిల్లాలో ఉన్న 3, 796 మందికి మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20,000/- ల వంతున రూ. 7.59 కోట్ల ఆర్థిక సహాయమును బ్యాంకు నందు జమచేయడం జరిగినదని తెలిపారు.

ఈదురుగాలులతో కూడిన వర్షం.. ప్రజలు ఉపశమనం

విశాలాంధ్ర-రాజాం : రాజాం పరిసర ప్రాంతాలలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం సుమారు ఒక గంట పాటు కురవడంతో వాతారణం ఒక్క సారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా వేసవి వేడి తాపంతో ఇబ్బంది పడిన ప్రజలకు ఈ వర్షంతో ఉపశమనం పోందారు. భారీ గాలులకు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల ఈదురు గాలుల ధాటికి చెట్లు నేలకొరిగాయి.

కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగు రేఖలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపునిచ్చారు.గత ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో 20 వేల రూపాయలు సాయం విడుదలతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల రూపాయలు లబ్ధి చేసారని తెలిపారు.సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని10 వేల రూపాయలు నుండి.20 వేల రూపాయలకు పెంచామని తెలిపారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టి 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు చేసి వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా అందించిన ఘన చరిత్ర టిడిపి కే సాధ్యం అయిందని అన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై 9 రూపాయలు సబ్సిడీ, చేపల ఎగుమతుల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని, చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలని ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

తక్షణమే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభల ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్ అన్నారు. సోమవారం విజయనగరం సిపిఐ ఆఫీస్ దాసరి నాగభూషణ్ అమర్ భవన్ లో జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే నెల 15 నుండి 18 వరకు తిరుపతి లో జాతీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడం కోసం అఖిలభారత యువజన సమాఖ్య అలు పెరగని పోరాటం చేస్తుందని, భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించడంలో ఏఐవైఎఫ్ పోరాటం చేసిందని గుర్తు చేశారు. భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయ్మెంట్ యాక్ట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే నిరుద్యోగ భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తిరుపతి వేదిక జరుగుతున్న జాతీయ మహాసభలలో అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు పిలుపునివ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బూర వాసు, కోట అప్పన్న ఏఐవైఎఫ్ నాయకులు వి రాజేష్ ,వెంకటేష్, హేమంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటి నుయ్యి ఆక్రమణ

ఆక్రమణను తొలగించాలంటూ డిప్యూటీ తహసిల్దార్‌కు రైతులు వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో మొనసబు వీధి సివారు ప్రాంతంలో మోపాడ వారి కలాల్లో గత కొన్ని సంవత్సరాల నుండి 11 సెంట్లు భూమిలో ఏర్పాటు చేసిన బావి ద్వారా సాగునీటిని వినియోగించుకుంటూ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించుకునేవారు ఇదిలా ఉండగా నూతిని కప్పివేసి నూతి చుట్టుపక్కల ఉన్న రైతులు ఆ భూమిని స్వాధీనపరుచుకుంటూ వ్యవహరిస్తున్న తీరుపై నూతిని పరిరక్షించాలంటు మా వ్యవసాయానికి ఉపయోగపడే సాగనీరు ఆ బావి నుండి మేము పొందుతున్నామని తెలియజేస్తూ నూతిని యధావిధిగా మాకు అప్ప చెప్పమంటూ ఎస్.కోట ఉప తాసిల్దార్ మూర్తికి రైతులు వినతి పత్రం అందజేశారు. దీనికి డిప్యూటీ తహసిల్దార్ మూర్తి సానుకూలంగా స్పందించినట్లు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోపాడ కృష్ణ, మోపాడ అప్పలనాయుడు, ఎం.చిన్ని కృష్ణ, మోపాడ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం గణేష్ టెంపుల్ వద్ద సోమవారం తెల్లవారుజామున యాక్సిడెంట్ జరిగింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయాలయ్యాయి. విశాఖ నుంచి బొగ్గులోడులో రాయపూర్ వెళ్తున్న లారీ బైకు ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. బైక్ నడుపుతున్న అనంతగిరి మండలం మూల వలసకు చెందిన కోటపర్తి లక్ష్మణరావు 35 అక్కడే ప్రాణాలు వదలగా వెనక కూర్చున్న మధురవాడ వాసి చోటే లాల్ (53) గోవర్ సాదివాల్ గ్రామం, బర్రెల పోలీస్ స్టేషన్, జబల్పూర్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై అనంతగిరి మండలం మూలవలస పండక్కి వెళ్లి తిరిగి ప్రయాణంలో ఈ యాక్సిడెంట్ జరిగింది. ఇతనికి కాలు విరగడం ఇతరగా గాయాల కావడంతో గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరి ఇరువురు పంబ్లింగ్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నార నీ గజపతినగరం ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను నాగాలాండ్ బృందం పరిశీలన

విశాలాంధ్ర-జామి: నాగాలాండ్‌కు చెందిన ఒక బృందం జిల్లాలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను స్వయంగా పరిశీలించేందుకు వచ్చింది. అందులో భాగంగా సోమవారం జామిమండలంలోని జామిలోని 7,1,2,10,8 అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అలాగే భీమసింగిలో 1,2 కేంద్రాలను, కుమరాంలోని 1,2 కేంద్రాలను పరిశీలించారు. బృందానికి జిల్లా ఐసిడిఎస్ పిడి రుక్సానా భేగం స్వయంగా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును వివరించారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం వివరాలను తెలియజేసారు. ఈసందర్భంగా పలువురు చిన్నారుల తల్లులతోనూ, గర్భిణీలతోనూ నాగాలాండ్ బృందం స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్రాల పనితీరుపై బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈకార్యక్రమంలో వారితోపాటు ఎస్‌కోట క్లస్టర్ సిడిపివో ఎం. ఉమా, సూపర్‌వైజర్లు డి. సునీత, జి.కృష్ణవేణి, జిల్లా డిపిఎ కె.రాము, బిపిసి కె.పద్మ, అంగన్‌వాడీ సిబ్బంది బి.కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్‌గా కిమిడి నాగార్జున

- నాగార్జున వర్గంలో ఆనందోత్సవాలు... - నాగార్జున ఇంటి వద్ద అభిమానులు సందడి

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు చీపురుపల్లికి తగిన గుర్తింపునిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు కొనసాగిస్తున్న కిమిడి నాగార్జునకు డిసిసిబి చైర్మన్గా పదవి బాధ్యతలను అప్పజెప్పడం పట్ల చీపురుపల్లి ప్రాంతంలో నాగార్జున వర్గంలో ఆనంద ఉత్సవాలు నెలకొన్నాయి. తెలుగుదేశం పార్టీకి ఎన్నికల ముందు నుండి తన వంతు సేవలను అందజేస్తూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే టికెట్ను ఆశించినప్పటికీ నాగార్జునకు దక్కకపోవడం పట్ల ఆయన వర్గీయులంతా అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినప్పటికీ తన కేడర్ను చెక్కుచెదనివ్వకుండా పార్టీ గెలుపు కోసం నిర్విరామముగా ఆయన కృషి చేశారు. ఎన్నికల పర్యటనలో భాగంగా చీపురుపల్లిలో పర్యటించిన చంద్రబాబునాయుడు కూడా నాగార్జున వెనుక ఉన్న ప్రజా ఆదరణను గుర్తించారు. ఎన్నికల పర్యటనలోనే నాగార్జున భవిష్యత్తుకు తాను భరోసాగా నిలుస్తానని అప్పట్లోనే చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ఆయన వర్గీలంతా కలిసికట్టుగా పనిచేసి స్థానిక శాసనసభ్యులను గెలిపించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో పలు నామినేటెడ్ పదవులు అన్ని భర్తీ అవుతున్నప్పటికీ కిమిడి నాగార్జునకు నేటి వరకు ఇటువంటి నామినేటెడ్ పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. తాజాగా శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారుల సదస్సుకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కిమిడి నాగార్జునకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రాధాన్యతనివడంతో నాగార్జున వర్గీలలో సంతృప్తి వ్యక్తం అయింది. తాజాగా జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ అధ్యక్షునిగా పదవిని అందజేయడంతో నాగార్జున వర్గీయులు సంబరాలు చేసుకుంటున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

పాల్గొన్న టూరిజం డైరెక్టర్ సుధారాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం బర్తాపురం గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధులు సుమారు రెండు లక్షల రూపాయలతో ఎంపీపీ సండి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా వేయుచున్న సీసీ రోడ్డుకి భూమిపూజ చేసి కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించిన శృంగవరపుకోట వైస్ ఎంపీపీ రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి ఈ కార్యక్రమంలో ఇందుకూరి రామరాజు (బుల్లి బాబు) సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, సుంకరి బుల్లి, కాండ్రేగుల శంకర్, ఆదారి అప్పారావు, సత్తిబాబు రాజు, ఆదిబాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన వేసవి శిక్షణ తరగతులు

శాఖ గ్రంథాలయ అధికారి మేరి నిర్మల

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మండలంలోని శాఖ గ్రంథాలయంలో ఈనెల 28 నుంచి వచ్చే నెల ఆరు వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని మండల శాఖ గ్రంథాల య అధికారి మీ మేరీ నిర్మల తెలిపారు. సోమవారం గ్రంథాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ తరగతులలో కథలు చెప్పడం రాయడం, పెయింట్లు వేయడం, క్రాఫ్ట్, మొదలగు ఇంకా వివిధ రకాల అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజైనా వ్యవసాయ అధికారి బి రమేష్ పాల్గొని పలు అంశాలపై శిక్షణ గురించి తెలిపారని ఆమె తెలిపారు. 15 మంది విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేలా

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 30 న ఉదయం 10 గంటలకు మహిళా ప్రాంగణం వద్ద గల ప్రభుత్వ ఐ.టి.ఐలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి అరుణ తెలిపారు. భారత్ బయోటెక్, హీరో మోటో కార్ప్, మెడ్ ప్లస్ ఫార్మసీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, గెలాక్సి హెల్త్ ఇన్సురన్సు 8 కంపనీలలో 705 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ముందుగా www.ncs.gov.in website లో job seeker loginలో నమోదు చేసుకొని తన బయో డేటాను, రెండు పాస్ ఫోటోలను, తీసుకొని మహిళా ప్రాంగణం వద్ద గల ప్రభుత్వ ఐ.టి.ఐ వద్ద హాజరు కావాలని తెలిపారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం బాలికల పాఠశాలలో సోమవారం ఉదయం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సతీమణి సింధు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధికి ఉచిత కుట్టు శిక్షణ దోహదపడుతుందని అన్నారు. వారి అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, ఎంపీడీవో బి కళ్యాణి, టిడిపి నాయకులు అరుణ, వివి ప్రదీప్ కుమార్, మరియు పాఠశాల హెచ్ఎం కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజాం జూనియర్ సివిల్ జడ్జి వారి దివ్యసముఖమునకు

IA 179/2023. OS. 55 / 2011

Between:
బట్న రమణ వగైరాలు. .... వాదులు
And
బట్న చిన్నికృష్ణ వగైరాలు. .... ప్రతివాదులు

TO 25వ ప్రతివాది
వాన రమాకుమారి, భర్త శివరామకృష్ణ,
తండ్రి లేటు రామలింగేశ్వరరావు,
వయస్సు 33 సంవత్సరములు, హిందూ,
సోళేన నరసన్నపేట, నరసన్నపేట మండలం,
శ్రీకాకుళం జిల్లా.

పబ్లిక్ నోటీసు

పై నెంబరు గల దావాలో వాది మీపై లీగల్ హైర్స్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినను మీకు నోటీసులు జారీకానందున మీ హాజరు నిమిత్తము సదరు కోర్టువారు తేది 13-05-2025న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

By Order
P. SRINIVAS,
M.A., HDSE, LLM.
Advocate & Notary
Rajam, Vizianagaram District
Place : Rajam Cell : 7013131858.
Date :28-04-2025

రుషీ డాన్స్ స్టూడియో ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలంలోని మొయిద జంక్షన్ వద్ద చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర సిరమ్మ సోమవారం నాడు రుషీ డాన్స్ స్టూడియోను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుషీ డాన్స్ ప్రోగ్రాం మన జిల్లా లోనే మంచి పేరు తీసుకురావాలన్నారు డాన్స్ ప్రోగ్రాం పేరేత్తితే ఆది రుషీ డాన్స్ ప్రోగ్రాం అయి ఉండాలని తెలిపారు. అనంతరం రుషీ డాన్స్ స్టూడియో వారికి కొంత నగదు సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో రుషి డాన్స్ ప్రోగ్రాం సభ్యులు, పల్సర్ బైక్ రమణ, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

అసంఘటితరంగా కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి చట్టబద్ధత కల్పించాలి

పట్టణ కళాసీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు రక్తం చిందించి సాధించిన 44 కార్మిక చట్టాలను చట్ట సవరణ పేరుతో కార్మిక హక్కులకు తూట్లు పొడిచారని హక్కుల సాధన కోసం కార్మిక సంఘాలు మేధావులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పట్టణ కళాసీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ పిలుపునిచ్చారు. సోమవారం కళాసీ సంఘం కార్యాలయంలో మేడే వేడుకలు జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ శ్రమ దోపిడీ నుండి విముక్తి కావాలని, 8గం.ల పనిదినం కావాలని, కార్మికులారా ఏకం కండు అంటూ 1886 నాడు చికాగో (అమెరికా) కార్మికుల పిలుపును అందుకుని నేటి వరకు ప్రపంచంలోని అనేక దేశాలలో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని దినం కోసం, శ్రమకు తగ్గ వేతనాల కోసం, కార్మికుల హక్కుల కోసం ఉద్యమించి విజయాలు సాధించారని. ఆ విధంగా నేడు మన దేశంలో పాలకులు అనుసరిస్తున్న నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కోరారు. జీవనాడి లాంటి వ్యవసాయం, పారిశ్రామిక రంగాలను కాపాడుకోవాలి. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారు. దీనివలన ఇకనుండి ప్రభుత్వం పరిశ్రమల్లో గాని ప్రైవేటు పరిశ్రమల్లో గాని రోజుకి 8 గంటల బదులు 12 గంటలు పని చేయాలి. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు గాని సమ్మె చేసే హక్కు గానీ లేకుండా చేసి కార్పొరేట్లకు బహుళజాతి సంస్థలకు కార్మికులను నయా బానిసలుగా మారుస్తున్నారు. మరోవైపు అసంఘటిత రంగ కార్మికులు ఏ విధమైన చట్టబద్ధహక్కులు లేకుండా ఉన్నారు. కార్మికులు చట్టబద్ధ హక్కులు సాధించుకోవడం కోసం మరింత స్ఫూర్తి దాయకంగా మేడేను నిర్వహించాలని, రైతులు, కూలీలు, మేధావులు వివిధ ప్రజాసంఘాల వారు ఈ కార్యక్రమంలో

పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాసీ సంఘం అధ్యక్షులు బోగాది అప్పలస్వామి, ఉపాధ్యక్షులు పిరిడి అప్పారావు, సహాయ కార్యదర్శి ఎరబాల అప్పారావు, నాయకులు పైలా రామకృష్ణ, గోపి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం : మే 1వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశీ సంఘం ఆఫీస్ వద్ద "మేడే" జెండా ఆవిష్కరణ, సాయంత్రం 4 గం,,లకు ఊరేగింపు కళాసి సంఘం ఆఫీసు వద్ద నుండి, సాయంత్రం 5 గం.లకు తాండ్రపాపారాయ సెంటర్లో బహిరంగ సభ. **అధ్యక్షత :** కా॥ డి.వర్మ, కళాశీ సంఘం కార్యదర్శి. **ముఖ్య అతిథి:** ఆర్. నారాయణమూర్తి,

ప్రధాన వక్త : కా॥ సింహాద్రి ఝాన్సీ, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. **వక్తలు :** కా॥ భోగాది అప్పలస్వామి, పట్టణ కళాసి సంఘం అధ్యక్షులు, కా॥ బెహరా శంకర్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, ఏఐఎఫ్టియు మజ్జి జగన్నాధరావు, ప్రముఖ న్యాయవాది, కళాసి సంఘం న్యాయ సలహాదారు, కా॥ కర్రోతు శంకర్రావు, ది బొబ్బిలి మోటార్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, తదితరులు ప్రసంగిస్తారు. బహిరంగ సభలలో ప్రజా కళాకారుల సమైక్య వారిచే అమరుల నృత్యగానం నెత్తుటి దీపాలు ప్రదర్శించబడును.

ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఆటో పత్రాలను ఆర్డీఓ తనిఖీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపో సిబ్బందితో కలిసి ఆర్టీవో అధికారులు ఎస్.కోట కొత్తవలస మెయిన్ రోడ్ లో ఆటోలను తనిఖీ చేసి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు ఫైన్లు వేయడం జరిగింది ఇందులో భాగంగా 115 ఆటోలను తనిఖీ చేయగా 11 ఆటోలకు ఫైన్స్ వేసి, ఎనిమిది ఆటోలను తగిన పత్రాలు లేని కారణంగా సీజ్ చేశారు, తద్వారా 1,20,000 రూపాయల ఫైన్లు వేయడం జరిగింది. అనంతరం ఆటో డ్రైవర్లకు పరిమితికి లోపే ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆర్టీవో అధికారిని ఎం ఉష తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కే రమేష్ మరియు డిపో సిబ్బంది ఆర్టీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివితే ప్రతిభ కనబరచవచ్చు

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : ఏ ఒక్క విద్యార్థి అయినా ఇష్టపడి శ్రద్ధగా చదివితే ప్రతిభ కనబరచవచ్చునని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల తన క్యాంప్ కార్యాలయంలో రంగాపురంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసి సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. కొట్టాడా జడ్పీ హైస్కూల్లో 592 మార్కులు సాధించిన పి.భాగ్యశ్రీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుండి వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో మే ఒకటో తేదీ నుండి మే 31వ తేదీ2025 వరకు వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఇప్పటికి 18 సంవత్సరాల నుండి ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, చిన్నవారి నుండి పెద్దవారి వరకు యువత పెడద్రోవ పడుతుందని, మొబైల్ కు ఎడిట్ అవుతున్నారని దీనిని క్రీడల ద్వారా కొంచెం అయినా అరికట్టవచ్చనే దృఢ సంకల్పంతో ప్రతి సంవత్సరం 150 మంది చిన్నారులను భావి భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా తయారు చేస్తున్నామని, క్రీడాకారులకు క్రీడా దుస్తులను, ప్రతిరోజు ఉదయం పౌష్టికాహారం గ్రుడ్డు పాలు, సాయంత్రం నిమ్మరసం,గ్లూకోస్ అందిస్తామని ఇవన్నీ మా మిత్రులు సహాయ సహకారాలతో చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు సహాయ సహకారములు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ కోచ్, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాల క్రీడామైదానం నుండి ఎంతోమంది జిల్లా రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారులు తయారయ్యారని, ఈ వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఉంటుందని. నిష్ణాతులైన మహమ్మద్ అస్లాం, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు కోచ్ లు గా వ్యవహరిస్తారని అన్నారు.

పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 500 మార్కులు దాటిన ఐదుగురు విద్యార్థులకు సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు మరియు ఎంపీటీసీ చిరంజీవినాయుడు మెరిట్ విద్యార్థులను సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల టాపర్స్ గా 600 మార్కులకు గాను అట్టాడ రాజశేఖర్ 533, చందక నిర్మల 528, పాత్రుని దినేష్ 527, చందక విద్య శ్రీ 522, గొర్లె ప్రవీణ్ 514 మార్కులతో పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్. వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఎంపీటీసీ చిరంజీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినతులను గడువు లోపలే పరిష్కరించాలి

- పిజిఆర్ఎస్‌కు 188 వినతులు
- వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ సూచన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను లాగిన్‌లో అధికారులు ఎప్పటికప్పుడు చూడాలని, ఇంకనూ చూడవలసిన కాలం లో ఎప్పుడు చూసినా సున్నా కనపడాలని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. వివిధ శాఖల అధికారుల వద్ద చూడకుండా ఉన్న వినతులు వెంటనే చూడాలని ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతిరోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్‌కు 188 వినతులు అందాయి. కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జేసి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్లు మురళి, ప్రమీల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 188 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 80 వినతులు అందాయి. పంచాయతిశాఖకు 15, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 30 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 07, జివిఎస్‌డబ్ల్యుకు 06, విద్యా శాఖకు 5, హౌసింగ్‌కు 2 అండగా, వైద్య శాఖకు 01, విద్యుత్ శాఖకు 2 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

సమయ పాలన పాటించాలి : ప్రభుత్వ కార్యాలయాలకు హాజరయ్యే అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ సమయాలలో కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటు లో ఉండాలని ఆదేశించారు. అనేక మంది కార్యాలయాలకు ఆలస్యంగా వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10.45 గంటలకు అన్ని కార్యాలయాల హాజరు పట్టీ ని ఫోటో తీసి డి.ఆర్.ఓ కు పెట్టాలని, ఆలస్యం అయిన వారికీ సి.ఎల్ మార్క్ చేయాలనీ సూచించారు.

వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి : వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్య తెలేత్తకుండా చూడాలని ఎం.పి.డి.ఓ లకు, ఈ.ఓ.పి.ఆర్.డి లకు కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాల్లో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలనీ తహసిల్దార్లకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్‌లను ఏర్పాటు చేయాలని, హీట్ వేవ్స్ పై డైలీ రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-జామి: మంఢలంలోని భీమసింగిలో గోస్తనీనదిలో ఇసుకను అర్ధరాత్రి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను జామి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆదివారం రాత్రి నదిలో ఇసుక తరలింపు జరుగుతుందని వచ్చిన సమాచారంపై ఎస్ఐ వీర జనార్ధన్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈసమయంలో నదినుంచి ఇసుక తరలింపు చేస్తున్న 4ట్రాక్టర్లను పట్టుకుని వాటిని స్టేషన్‌కు తరలించారు. వాటిని మైనింగ్ అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం నివేదిక పంపించినట్లు పోలీసులు తెలిపారు.

పివిజి జయంతి సభను విజయవంతం చెయ్యండి : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత కలిగిన మహోన్నత వ్యక్తి సంస్థానాదీశుడు స్వర్గీయ పివిజి రాజు 101 వ జయంతి సభను విజయవంతం చెయ్యాలని డాక్టర్ పివిజి రాజు కళా వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. సోమవారం గురజాడ అప్పారావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే ఒకటిన ఉదయం 11 గంటలకు గురజాడ జిల్లా గ్రంధాలయంలో పివిజి జయంతి సభను నిర్వహిస్తున్నామని, పివిజి సేవలు, ఉదారత, నిబద్ధత, రాజకీయాల్లో తెచ్చిన మార్పులు నేటి తరం యువతీ యువకులకు చెప్పాల్సిన అవసరం ఉందని దేశ రాజకీయ చరిత్రలో పట్టాభిషేకం అయిన రాజు సోషలిస్టు గా మారి ప్రజాసేవ చేసింది ఒక్క పివిజి మాత్రమేనని భీశెట్టి అన్నారు,ప్రతి సంవత్సరం పివిజి జయంతిని పురస్కరించుకుని సమాజంలో వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాలు అందచేస్తున్నామని 2025 సంవత్సరంకి గాను పదిమందిని ఎంపిక చేశామని విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ప్రముఖ సాయంకాలం దినపత్రిక సంపాదకుడు వి.వి.రమణమూర్తి, ప్రముఖ వయోలిన్ వాయిద్య కారులు ద్వారం దుర్గాప్రసాదరావు, ఎన్.సి.ఎస్. సంస్థల అధినేత నరాయణం శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.బి.వెంకట్, హోమియో వైద్యులు డాక్టర్ గాడి ప్రసాదరావు, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి అధ్యక్షుడు మరిసర్ల కృష్ణమూర్తినాయుడు, మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న చీకటి చంద్రికా రాణిలను కమిటీ ఎంపిక చేసిందని గురువారం జరిగే పురస్కార ప్రదాన సభలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతులమీదుగా సత్కరించటం జరుగుతుందని భీశెట్టి తెలిపారు. ఈసమావేశంలో వేదిక కార్యదర్శి కొత్త సునీల్‌కుమార్, సముద్రాల గురుప్రసాద్, పిడకల ప్రభాకరరావు, గురజాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మానవాళి ఆరోగ్యం

విశాలాంధ్ర-వేపాడ : ప్రస్తుతం మానవాళి ఆరోగ్య జీవితం సరైన పోషకాహారాలు అందక పోవడంతో ఆరోగ్యాలు క్షీణిస్తున్న తరుణంలో ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలు మానవాళి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగ కరమని వెలుగు ఏ.పి.ఎం సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వేపాడ వెలుగు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న ఉత్పత్తులను అమ్మకం జరిపారు. ఈ ఉత్పత్తులు వీలుపర్తి యూనిట్ గ్రామాల్లో గల రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు కావడంతో కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కావున స్థానిక ప్రజలందరూ కూడా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులని ప్రోత్సహించవలసిందిగా పిలుపు నిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులు వినియోగించడం వలన నేటి సమాజంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొని వాటి నుండి విముక్తి పొందడంతో పాటు వారి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవడం ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వీలుపర్తి యూనిట్ ఇంచార్జ్ రాము, ఈడీపీ అవతారం, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

హుదూద్ ఇల్లు చనిపోయిన లబ్ధిదారుల వారసులకు పట్టాలు ఇవ్వాలి

సిపిఐ ఎస్ కోట నియోజకవర్గం కార్యదర్శి దేగల అప్పలరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అలమండ గ్రామంలో హుదూద్ ఇల్లు చనిపోయిన లబ్ధిదారుల వారసులకు పట్టాలు ఇవ్వాలని కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఎస్ కోట నియోజకవర్గం కార్యదర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుదూద్ కారణంగా నష్టపోయిన వారికి 2018 లో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం జామి మండలం అలమండ గ్రామంలో 160 ఇల్లు నిర్మించడం జరిగిందని,2022 లో లాటరీ ద్వారా 135 మందికి ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు అయితే మిగిలిన 25 మందికి చనిపోయిన వారసులకు ఇల్లు కేటాయించాలన్నారు పట్టాల ఇవ్వకుండా ఉన్నవారిలో ఎక్కువగా దళితులు, వెనుకబడిన వారే ఉన్నారన్నారు. వెంటనే వీరికి ఇల్లు కేటాయించేందుకు ప్రయత్నం చేయాలన్నారు అలాగే కాలనీలో ఇప్పటికీ మౌలిక వసతులు లేక ప్రజలంతా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి చనిపోయిన లబ్ధిదారుల వారసులకు ఇల్లు ఇవ్వడంతో పాటు కాలనీలో మౌలిక వస్తువులు కల్పించేందుకు ప్రయత్నం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

- మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- జిల్లాలోని మత్స్యకారులకు రూ.7.59 కోట్లు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రంలోని మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ప్రవాసాంధ్రుల సాధికారిత, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. దీనిలో భాగంగానే వేట నిషేధకాలంలో అందజేసే భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు రెట్టింపుచేసి ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రారంభించిన మత్స్యకారుల సేవలో కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 3,796 మంది తీరప్రాంత మత్స్యకారులకు వేటనిషేధ కాల భృతి కింద ఒక్కొక్కరికి రూ.20 వేల వంతున రూ.7.59 కోట్ల మొత్తానికి సంబంధించిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ్యులు లోకం నాగమాధవి, పూసపాటి అదితి గజపతి, ఎం.ఎల్.సి. ఇందుకూరి రఘురాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1,29,718 మంది మత్స్యకారులకు వేటవిరామ భృతి కింద రూ.259 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు ప్రతినెలా ఫించన్లు అందిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులు చేపలవేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామని, వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు లీటరుపై రూ.9 సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల కోసం రాష్ట్రంలో 10 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 5 ఫిషింగ్ హార్బర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మత్స్యకార మహిళలతో వీడ్ కల్చర్ ద్వారా చేపపిల్లల ఉత్పత్తిని ప్రోత్సహిస్తా మన్నారు. దేశంలో తయారవుతున్న మత్స్య ఉత్పత్తుల్లో మన రాష్ట్రం నుంచే 29శాతం ఉత్పత్తి అవుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వం తమకు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించు కొని తమ జీవనాన్ని మెరుగువరచుకొనేందుకు మత్స్యకారులు ముందుకు రావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే నాగమాధవి కోరినట్టుగా జిల్లాలో చింతపల్లి వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ స్థానంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు గల సాంకేతిక అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు మండలాల పరిధిలోని 19 గ్రామాల్లో మత్స్యకారులు నివసిస్తున్నా రని, వారిలో చేపలవేట జీవనాధారంగా 4 వేల మంది వరకు జీవిస్తున్నారని చెప్పారు. వీరిలో అర్హులైన 3,796 మందిని గుర్తించి వేట నిషేధకాల భృతి అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిఏటా 5 వేల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద ఉత్పత్తి అవుతోందని, దీనిని రెట్టింపు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగమాధవి మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆలోచన చేస్తోంద న్నారు. మత్స్య ఉత్పత్తుల నిల్వ, ప్రాసెసింగ్ కోసం అవసరమైన సదుపాయాలు ప్రభుత్వం

కల్పిస్తుందన్నారు. మత్స్యకారులు దూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా నిరోధించేందుకు ఈ ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రిని కోరారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి మాట్లాడుతూ మత్స్యకారులకు తెలుగుదేశం గతం నుంచే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పైడితల్లి అమ్మవారి పండుగ జరుపుకోవడంలో మత్స్యకారులదే ప్రధానపాత్ర అని పేర్కొన్నారు. వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి వున్నట్లు చెప్పారు. ఎం.ఎల్.సి. ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ మత్స్యకారులకు రెట్టింపు సహాయాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు అండగా నిలవాల్సి వుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, అవకాశాలు వినియోగించుకొని తమ జీవనప్రమాణాలు మెరుగుపరచుకొనేందుకు మత్స్య కారులు ముందుకు రావాలన్నారు. మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బర్రి చినప్పన్న, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయకృష్ణ, మత్స్యకార సంఘాల నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలోని విజయనగరం 1వ పట్టణ, 2వ పట్టణ, విజయనగరం రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వేసవి సెలవులు సందర్భంగా తమ స్వంత ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మోనటరింగు సిస్టం) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్)ను ప్రత్యేకంగా రూపొందించిందన్నారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లోనే ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఈమొబైల్ యాప్ సేవలు విజయనగరం వన్ టౌన్, టూ టౌన్, రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి అందుబాటులో ఉందన్నారు. ఈ ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ వినియోగం వలన ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా పని చేస్తుందన్నారు. ఈ పోలీసు స్టేషను పరిధిలోని ప్రజలెవరైనా తాము ఇల్లు విడిచి తమ స్వంత అవసరాలు లేదా పనులు లేదా ఉద్యోగరీత్యా లేదా పండగలకు లేదా ఏదైన ఇతర కారణాల వలన బయట ప్రాంతాలకు వెళ్తున్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముందస్తు సమాచారాన్ని అందించినట్లయితే పోలీసులు ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారన్నారు. ఇందుకుగాను వారు తమ స్మార్ట్ ఫోనులో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ ను డౌన్లోడు చేసుకొని, ఇంటి నుండే తమ పేరు, ఫోను నంబరు, లొకేషను వంటి ఇతర వివరాలను, ఎల్.హెచ్.ఎం.ఎస్.సేవలను ఎప్పటి నుండి ఎప్పటి వరకు పొందాలన్న విషయాలను యాప్ లో నమోదు చేసి, రిక్వెస్ట్ పంపాలన్నారు. రిక్వెస్ట్ పంపిన తరువాత వారి మొబైల్ నంబరుకు ఒక రిజిస్ట్రేషను నంబరు వస్తుందని, ఈ నంబరునే యూజర్ ఐడిగా పొందవచ్చునన్నారు. ఇలా రిక్వెస్ట్ పంపిన తరువాత సంబంధిత పోలీసు స్టేషను నుండి పోలీసులు సదరు ఇంటిని సందర్శించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఆయా ఇండ్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో ఈ యాప్ ను అనుసంధానం చేయడం వలన దొంగతనంలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేసించిన వెంటనే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేస్తూ, అలారం మ్రోగుతుందన్నారు. దీనితో పోలీసులు అప్రమత్తమై, సంబంధిత పోలీసు స్టేషనుకు సమాచారం అందించి, దొంగతనాలు జరగకుండా సులువుగా నియంత్రించడంతోపాటు, నిందితులను కూడా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవచ్చునన్నారు. విజయనగరం వన్ టౌన్, టూ టౌన్, రూరల్, బొబ్బిలి,నెల్లిమర్ల పోలీసు స్టేషను పరిధిలోని కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎల్.హెచ్.ఎం.ఎస్. సేవలను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్ళాలన్నా ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ఉచితంగా వినియోగించుకోవాలని, దొంగతనాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

బ్లాస్టింగ్ పదార్థాలు గిడ్డంగి అనుమతులు రద్దు చేయాలి

జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో చామలాదేవి అగ్రహారం, గ్రామస్తులు ఫిర్యాదు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చామలాదేవి అగ్రహారం రెవిన్యూలో సర్వే నంబర్ 4లో రాతి క్వారీ బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగికి అనుమతులు రద్దు చేయాలంటూ చామలా దేవిగ్రహారం,వావిలపాడు గ్రామాల చెందిన గ్రామస్తులు ఆర్. వెంకట్రావు, కే.సింహాచలం నాయుడు, వి.శ్రీనివాసరావు, ఎన్. కాశిబాబు,రాజు తదితరులు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ గిడ్డంగికి పంచాయతీ తీర్మానం ఇచ్చినప్పుడే గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పుడు రెవెన్యూ అధికారులు స్పందించి పంచాయతీ అనుమతులు ఇచ్చినా గిడ్డంగికి అనుమతులు ఇవ్వడం జరగదని చెప్పారని,కానీ గిడ్డంగి యజమాని ఏడవాక ఉమా మహేశ్వరరావు అన్ని అనుమతులు తెచ్చుకోవడం జరిగిందని చెప్పడంతో గిడ్డంగికి సమీపంలో ఉన్న చామలాదేవి అగ్రహారం,వావిలపాడు గ్రామస్తులు చుట్టుపక్కల కల్లాలు వ్యవసాయ రైతులు ఆవేదన చెందుతూ అనుమతులు ఎలా ఇస్తారని నిలదీస్తున్నారు. అలాగే గిడ్డంగి నిర్మాణ విషయంలో సమీప గ్రామాల ప్రజల అభిప్రాయం తీసుకోవలసిన బాధ్యత అధికారులకు లేదా దానివలన జరిగే అనర్ధాలపై గ్రామస్తులకు అధికారులుతెలియపరచవలసిన అవసరం లేదా అని మండిపడుతున్నారు. కాగా సోమవారం జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా స్పందించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేసి ఈ గిడ్డంగి నిర్మాణంపై పూర్తి దర్యాప్తు చేపట్టి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

డా. రాజేష్ పరామర్శ

విశాలాంధ్ర-రేగిడి/రాజాం : రేగిడి ఆమదాలవలస మండల వైకాపా నాయకుడు టంకాల అచ్చెన్నాయుడు సోదరుడు టంకాల గజవర్ధనరావు ను వైకాపా రాజాం నియోజక వర్గం ఇన్చార్జ్ డా. తలే రాజేష్ సోమవారం పరామర్శించారు. గజవర్ధనరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయన్ను పరామర్శించిన రాజేష్, మెడికల్ రిపోర్టులు అన్నీ పరిశీలించి రిపోర్టులను బాగానే ఉన్నాయి మీరు త్వరగా కోలుకుంటారని ఆయనకు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు నాయకులు టంకాల ఉమాపావినాయుడు, బచ్చినాయుడు, అచ్చెన్నాయుడు, విజినిగిరి విజయమోహనరావు, గణపతి, పుండరీకాక్ష్య, టంకాల సత్యనారాయణ, వి. కోటేశ్వరరావు, ఆలుబిల్లి రాజేష్, శ్రీను, చల్ల పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు సిద్ధం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : వచ్చేనెల 2 నుండి 4 వరకు కాకినాడలో జరగబోయే 12 వ రాష్ట్రస్థాయి స్త్రీ,పురుషుల బీచ్ కబడ్డీ పోటీలలో పాల్గొనే విజయనగరం జిల్లా జట్లు ఎంపిక సారిపల్లి లో ఎంపికలు జరిగాయి. ఎంపికైన వారు కాకినాడ లో జరగబోయే పోటీల్లో పాల్గొంటారు. ఎంపికులకు కార్యదర్శి కె.వి ప్రభావతి ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణరావు, ట్రెజరర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు తౌడు బాబు శ్రీను, గోపాల్, భాను, తిరుపతిరావు, ఆది బాబు వెంకటరావు, పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రంగారావు దొర, చైర్మన్ ఐ.వి.పి. రాజు జిల్లా జట్లు విజయం సాధించాలని ఈ సందర్భంగా కోరారు.

తల్లిదండ్రుల్లారా జర భద్రం..!

మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు

విశాలాంధ్ర-రాజాం : ప్రతి తల్లి, తండ్రి గుర్తుపెట్టుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమనగా. ప్రస్తుతం పిల్లలకు స్కూలు సెలవులు కావడంతో పిల్లలు ఆటలపై మక్కువ చూపించకుండా కాస్త తక్కువ వయసు పిల్లలు అయితే సెల్ ఫోన్లు వినియోగించి వాటిలో గేములు ఆడటం మొదలు పెడుతూ ఉంటారు. మరి కాస్త పెద్ద వయసు మైనర్లు అయితే వాళ్ళ ఇంటి వద్ద అయినా, లేక బంధుమిత్రుల ఇంటి వద్ద అయినా, లేక తాతయ్య వాళ్ళ ఊరు ఈ వేసవి సెలవులకు వెళ్లినప్పుడు అయినా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇలాంటి సందర్భాలలో ఇళ్లల్లో పెట్టిన బైకుల తాళాలను ఇంట్లో వారికి తెలియకుండా బైకుల తాళాలు పట్టుకు వెళ్లి బైకులతో వీధులలో, రోడ్లపై తిరిగేందుకు ప్రయత్నిస్తూ ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ నేర్చుకుంటూ ఉంటారు. ఇలాంటి సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు అయిన జరిగే అవకాశాలు ఉంటాయి. కావున, పిల్లల చేతికి తాళాలు అందకుండా, డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురి కాకుండా తల్లితండ్రులు ముఖ్యంగా జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది. ప్రమాదాలు జరిగాక లబోదిబోమని ఏడ్చే కన్నా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఒకపక్క పిల్లలను, మరోపక్క ఎదుటివారిని కాపాడిన వాళ్ళు అవుతారు.

పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ సాగర్

విశాలాంధ్ర-తెర్లాం : మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్ఐ సాగర్ బాబు కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ తెలిపిన వివరాలు మేరకు ఇద్దవోలు, నందిగాం గ్రామాల్లో గ్రామ దేవత పండగ జరుపుకునేందుకు ప్రజలు శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతున్నామన్నారు. అలాగే ఉద్దవోల గ్రామం కు గ్రామ దేవత పండగ నిమిత్తం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి 30 మంది సిబ్బందిని ఆ గ్రామం లో ఏర్పాటు చెయ్యడం జరిగింది అని అన్నారు. నందిగాం గ్రామం లో ఎటువంటి అల్లర్లు జరగకుండా 20 మంది సిబ్బంది ఏర్పాటు చెయ్యడం జరిగింది అన్నారు. ఈ రెండు గ్రామాల్లో గ్రామ దేవత పండుగలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని తెర్లాం ఎస్ ఐ సాగర్ బాబు పెద్దలను ప్రజలను కోరారు.

మంగళగిరిలో జనవాణి పరిష్కార వేదికలో పాల్గొన్న మాజీ మంత్రి పడాల అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం : మంగళగిరిలో జన వాణి ప్రజా పరిష్కార వేదిక లో సోమవారం మాజీ మంత్రి జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెకు మెంటాడ మండలం చింతాడ వలస గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గేదెల రామునాయుడు పై ఫిర్యాదు అందింది. ఇంతకుముందు ఆయనను తీసివేయగా మరల రీ పోస్టింగ్ ఎలా ఇచ్చారని విచారణ చేపట్టాలని గ్రామానికి చెందిన చింత పైడితల్లి గేదెల చంద్రశేఖర్‌లు ఫిర్యాదు చేశారు. అనంతరం ఫిర్యాదును పరిష్కరించి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.

ఘనంగా సమ్మర్ క్యాంపింగ్

విశాలాంధ్ర-గజపతినగరం : మండల కేంద్రం గజపతినగరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి యజ్జల స్వప్న ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపింగ్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, ఇతరులు పుస్తక పఠనం వల్ల, పత్రికల పట నం వల్ల వారి వారి జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు దోహదపడు తుందన్నారు. ఈ వేసవి కాలంలో సెలవులు కారణంగా పుస్తక పఠనం చాలా మంచిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

బాగా చదవాలి - తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి

- పదిలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థులతో కలెక్టర్
- విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అభినందన

విశాలాంధ్ర-విజయనగరం : విద్యార్థులు తమ దృష్టంతా చదువుపై కేంద్రీకరించి భవిష్యత్తులోనూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై తమ తల్లిదండ్రులకు, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది పదో తరగతిలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు. ఇంటర్ తదితర పై తరగతుల్లోనూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, తమను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు రుణపడి వుండాలన్నారు. పలువురు బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బలంగా ఆరోగ్యంగా వున్నపుడే లక్ష్యాలను సాధించగలుగుతారని చెప్పారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు అభినందించారు. వారిని శాలువాతో సత్కరించి వారు ఏయే వృత్తుల్లో వున్నదీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. జిల్లా టాపర్‌గా నిలిచిన గర్భాం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సంగరెడ్డి వివేక్ తాను కంప్యూటర్ ఇంజనీర్ అవుతానని తెలిపాడు. ఒక విద్యార్థి తాను సివిల్స్ సాధించాలని భావిస్తున్నట్టు చెప్పగా, పలువురు తాము ఇంజనీరింగ్‌లో చేరుతామని వివరించారు. విద్యార్థులకు డా.ఏపిజె అబ్దుల్ కలాం రచించిన ఒక విజేత ఆత్మకథ, డా.బి.వి.పట్టాభిరాం రచించిన కష్టపడి చదవొద్దు - ఇష్టపడి చదవండి పుస్తకాలను బహూకరించారు. విద్యార్థులు సంగారెడ్డి వివేక్(జెడ్పీ హైస్కూల్, గర్భాం), కొయ్య హరీష్(ఏ.పి.మోడల్ స్కూల్, భోగాపురం), లావేటి మెహర్ రేష్మ(బి.సి.సంక్షేమ గురుకులం), చోడవరపు శివ(బి.సి.సంక్షేమ గురుకులం, కారాడ), పెదిరెడ్ల భాగ్యశ్రీ(జెడ్పీ హైసస్కూల్, కొట్యాడ), శంబంగి కలవల లక్ష్మి(జెడ్పీ హైస్కూల్, పక్కి), తాడేల రేవంత్(జెడ్పీ హైస్కూల్, భైరిపురం), సెనేటి మోహన్(బి.సి.సంక్షేమ గురుకులం, కారాడ), పైల యశోద(జెడ్పీ హైస్కూల్, జిన్నాం)లను సత్కరించారు.కె.జి.బి.వి.పాఠశాలల్లో 580కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సత్కరించారు. శతశాతం పైగా ఉత్తీర్ణత సాధించిన జామి, వంగర, గజపతినగరం, ఎల్.కోట కెజిబివి పాఠశాలల ప్రిన్సిపాల్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష ఏపిసి డా.ఏ.రామారావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలైనా అర్పిస్తాం కానీ - భూములను ఇచ్చేది లేదు

సీపీఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన గిరిజనలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖ గ్రామమైన మారిక భూములను ఆదాని పవర్ ప్లాంట్ కోసం ఇచ్చేది లేదని మా ప్రాణాలైనా ఇచ్చి కాపాడుకుంటామని మారిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పుతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆదాని గో బ్యాక్ అంటూ నినాదాలతో పాటు పవర్ ప్లాంట్ నిర్ణయాన్ని వెనకకు తీసుకోవాలంటూ ధర్నా చేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి గిరి శిఖర ప్రాంతమైన మారికలో 105 కుటుంబాలకు పైగా గిరిజనులు జీవనోపాధి సాగిస్తున్నారని, గిరిజనుల మౌలిక సదుపాయాలు విషయమై రోడ్డు నిమిత్తం ఎన్నో పోరాటాలు చేసి రోడ్డు సాధించుకుంటే, అలాంటి గిరిశిఖర గ్రామాన్ని గుజరాత్‌కు చెందిన ఆధాని ప్రైవేట్ కంపెనీకి గిరిజనుల భూములతో పాటు అటవీ ప్రాంతాన్ని అక్కడ ఉన్న అటవీ ఫలాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుమ్మక్కై ఆదానికి అప్పగించే నిర్ణయాన్ని ఆయన ఖండించారు. అభం శుభం తెలియని మారిక గిరిజనుల భూములను, ఇల్లను, బడిని, గుడిని ఖాళీ చేయించాలని చూడడం అమానుషమని, ప్రాణాలైనా ఇస్తాం కాని గ్రామాలని మాత్రం వదలమని గిరిజనులు ముక్తకంఠతో నినదించారు. అలాగే ఆధాని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్ణయాన్ని వెనకకు తీసుకొనేవరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు తప్పదని హెచ్చరించారు. భూములను అప్పగించే నిర్ణయాన్ని వెనకకు తీసుకోకపోతే ప్రాణాలకు తెగించి పోరాటాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఆధాని మీద ఉన్న శ్రద్ధ గిరిజనులపై లేకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రాంబాబు, సిపిఎం నాయకులు మద్దిల రమణ,గాడి అప్పారావు,గ్రామ సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ,జలారి వీరారాజు, పాలి సోమేశ్ కుమార్ గెమ్మెల బాబురావు, కిల్లోఆనంద్ రామకృష్ణ, గెమ్మెల అప్పలనాయుడు, బొబ్బిలి గణేష్, వెంకటరావు,శ్రీను, ఆశు కృష్ణ, అర్జున్ మారిక గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు .పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా 39 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 14, కుటుంబ కలహాలకు సంబంధించినవి 9, మోసాలకు పాల్పడినట్లు 5, నగదు లావాదేవీలకు సంబంధించినవి 4, ఇతర అంశాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమై నట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారులసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-బాడంగి : విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకార్యదర్శి వారి ఆదేశాలు మేరకు బాడంగి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభించారు. ఈ తరగతులు 2025 ఏప్రిల్ 28 నుండి 2025 జూన్ 6 వరకు మొత్తం 40రోజులు పాటు నిర్వహించడం జరుగును ఇందులో భాగంగా ఈరోజు బాడంగి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మరియు పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవి బాబు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాడంగి సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు భాగంగా తదుపరి సరస్వతి మాత చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన ఘావించారు. ఈ వేసవి శిక్షణా తరగతులను ఉద్దేశించి ముఖ్యాతిదులుగా విచ్చేసిన బాడంగి ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, బాడంగి సర్పంచ్ కండి రమేష్ మాట్లాడుతూ ఈ 40 రోజులు పాటు వేసవి శిక్షణా తరగతులు విద్యార్థిని విద్యార్థులు ఏవిధంగా వినియోగించుకోవాలో తెలుపుతూ అదేవిధంగా వారి జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు పిల్లలతో పంచుకున్నారు. తరగతి గదులలో విద్యతో పాటు ప్రపంచ ్ఞనం సము పార్జించడానికి ఏకైక మార్గం గ్రంథాలయాలు వినియోగించు కోవడమేనన్నారు. విద్యార్థులు గ్రంథాలయంలో నిర్వహించే ఈ వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఆనందంగా ఉంది కావున ఈ వేసవి శిక్షణా తరగతులు విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవడంలో ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యం కావున ఈ వేసవి సెలవులలో పిల్లలు ఎండలో తిరగనీయకుండా గ్రంథాలయాలకు పంపించడం ద్వారా మంచి భవిష్యత్తుకు పునాది వేసినవాళ్ళం అవుతామని తెలిపారు. చివరిగా బాడంగి గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు 40 రోజులు పాటు విద్యతో పాటు సాంకేతి పరిజ్ఞానం,మరియు మానత విలువలు పట్ల విద్యార్థిని విద్యార్థులలో మంచి మార్పు తీసుకొని వచ్చే అత్భుతమైన అవకాశమని అన్నారు. ఈ అవకాశమును అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగ. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన నేత భూకబ్జాపై చర్యలు తీసుకోండి

గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన చీపురుపల్లి వాసులు

విశాలాంధ్ర-విజయనగరం : చీపురుపల్లి పట్టణంలోని జీవిఆర్ పాలిటెక్నికల్ కళాశాలకు ఆనుకుని ఉన్న సర్వే నెం. 210-1లోని తవిటి చెరువు గెడ్డలో 1.53 ఎకరాల భూమిని స్థానిక జనసేన నేత విసినిగిరి శ్రీనివాసరావు తప్పుడు సర్వే నెంబర్ వేసి ఆక్రమించుకున్నారని చీపురుపల్లికి చెందిన పలువురు సోమవారం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసారు. రైతులకు ఎంతో ఉపయోగమైన పంట పొలాలకు సాగునీరు అందిస్తున్న గెడ్డను ఆక్రమించడమే కాకుండా మట్టితో కప్పి అమ్మకాలు కూడా చేసారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో కొసిరెడ్డి రమణ, కె.దాలయ్య, ఎస్.నారాయణరావు, నగేష్, గణేష్, ఆనందరావుతోపాటు పలువురు ఉన్నారు.

అనధికార నిర్మాణాలను ఎట్టి పరిస్థితులోనూ ఉపేక్షించబోము

విశాలాంధ్ర-విజయనగరం : అనధికార నిర్మాణాలను ఎట్టి పరిస్థితులోనూ ఉపేక్షించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రణాళిక సిబ్బంది సోమవారం అయ్యన్నపేటలోని అనుమతి లేని నిర్మాణాలను తొలగించి వేశారు. అయ్యన్నపేటలోని రెండు చోట్ల అనుమతులు లేకుండా స్టేర్ కేసు, ఇతర నిర్మాణాలను చేపట్టడాన్ని గుర్తించిన కమిషనర్ పల్లి నల్లనయ్య వాటిని తక్షణమే తొలగించాలని ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. దీంతో ఈరోజు వాటిని తొలగించి అక్కడ నుండి డబ్రిస్ ను కూడా తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో అనధికార, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులోనూ సహించబోమని చెప్పారు. ఇదే విషయమై పలుమార్లు తెలియజేసినప్పటికీ కొంతమంది బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. దీంతో వారికి కాలంతో పాటు డబ్బులు కూడా వృధా అవుతాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి నిర్మాణానికి నగరపాలక సంస్థ ప్రణాళిక విభాగం నుండి అనుమతులు తప్పనిసరని చెప్పారు.

కంటకాపల్లి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి వద్ద నున్న శారద పరిశ్రమ సమీపంలో గల బోదల సరస్వతి ఐరన్ అండ్ సిమెంట్ షాపు ముందు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించారని కొత్తవలస సిఐ షణ్ముఖరావు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి అతనిపై నుండి వెళ్లడంవల్ల సదరు గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై కొత్తవలస సీఐ సిహెచ్ షణ్ముఖరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

పశువుల వ్యాన్ పట్టివేత

విశాలాంధ్ర-జామి: అక్రమంగా వ్యాన్‌లో పశువులను తరలిస్తున్న ఓవ్యాన్‌ను జామి పోలీసులు పట్టుకున్నారు. లొట్లపల్లిలో నిర్వహిస్తున్న పశువుల సంతకు సోమవారం ఓవ్యాన్‌లో పరిమితికి మించి ఆరు పశువులను తరలిస్తుండగా లొట్లపల్లి జంక్షన్‌లో జామి పోలీసులు పట్టుకున్నారు. వెంటనే వ్యాన్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు జామి పోలీసులు తెలిపారు.

అద్భుతంగా కోదండరాముడి ఆలయం

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో చెల్లాపురం గ్రామంలో అతి పురాతన కోదండ రామాలయాన్ని పున:నిర్మాణం చేశారు. ఈ కార్యక్రమాన్ని విశాఖ జిల్లా కసింకోట వాస్తవ్యులు సహస్రాధిక దేవాలయ ప్రతిష్టాపకులు ఉపయోగ ముహూర్త వాస్తు జ్యోతిష్య మార్తాండ ఆగమపరవీణ సువర్ణాస్త ఘటా కరణ అర్చక ఎగ్జామినర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత ఇమాన్ రేజేటి రామాచార్యులు సంపూర్ణ పర్యవేక్షణలో మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు చేస్తూ 3వ రోజు శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా చేస్తామని ఆలయ కమిటీ తెలియజేశారు. 100 సంవత్సరాల పురాతన రామాలయాన్ని పునర్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని.ఈ ఆలయ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని గ్రామ ప్రజలు ఆలయ కమిటీ తెలియజేశారు. 3 రోజు 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని చుట్టుపక్కల గ్రామస్తులను భక్తులందరూ తీర్థ ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

మే 20 లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెకు మేము సై..

కొరాటం గ్రామంలో అంగన్వాడీలు

విశాలాంధ్ర-తెర్లాం : ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు, మండల సిఐటియు నాయకులు ఎస్. గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 బ్రిటిష్ కాలం నుండి కార్మికులకు రక్షణగా ఉన్న లేబర్ చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చి దేశంలో యావత్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసరిగా మార్చే ఈ దుర్మార్గమైన బిజెపి తెచ్చిన చట్టాలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 కార్మిక సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 3 క్రిమినల్ చట్టాల్లో చేసిన మార్పులు మరీ ఘోరంగా ఉన్నాయి. న్యాయధికారులు అధికారాలు తీసి పోలీసు అధికారుల చేతుల్లో పెట్టారు. ప్రభుత్వం తమ చేతిలో ఉన్న పోలీస్ అధికారులును అడ్డం పెట్టుకొని ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ నాయకులపై నిర్బంధం తీవ్రతరం చేయడానికి ఈ చట్టాలు వచ్చాయి. 3 క్రిమినల్ చట్టాలు లో మార్పులు కార్మికులకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయి. భారతీయ న్యాయ సంయుక్త చట్టం సెక్షన్ 111 కింద నాయకులను ఎన్ని రోజులైనా జైల్లో పెట్టే అధికారం ఇందులో ఉంది. ఇది అత్యంత దుర్మార్గమైన చట్టం అలాగే చిన్న కేసుల్లో కూడా కార్మికులకు నాయకులకు చేతులకు బేడీలు వేసి కోర్టుకు తీసుకెళ్లవచ్చుఇంతకంటే దుర్మార్గమైన చట్టం ఇంకోటి ఉండదు. బిజెపి ప్రభుత్వం కంటే బ్రిటీష్ వాడే నయమనిపిస్తుంది. కార్మికుల యావత్తు ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 20 సమ్మె కార్మిక వర్గానికి చావో రేవో తేల్చుకోవలసిన సమ్మని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లెటర్ జ్యోతి అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-వంగర : విజయనగరం కు చెందిన ఏపి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్లో నిర్వహించిన ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. ఈ పోటీ పరీక్షలకు రాజాం, రెగిడి, వంగర మండలాలకు చెందిన 4వ తరగతి నుండి 8వ తరగతికి చెందిన విద్యార్థులు సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు పరీక్ష అనంతరం ఫలితాలను ప్రకటించి, విజేతలకు ప్రతిభ చూపిన విద్యార్థులు సీనియర్ విభాగం లో బుగత దుర్గాప్రసాద్, పూసర్ల మహిదర్, జూనియర్ విభాగంలో బెవర డేవిడ్ కుమార్, బి.దర్శిణి, గొండేల డిసోజ్ కె.వికాష్ తదితరులు కుప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్, ఆర్.ఎం.ఏస్ మొ దలగు వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించి కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏ పి.ఇన్స్టిట్యూట్ ఉపాద్యాయులు శ్రావణ్ కుమార్, ప్రసన్నకుమార్, తిరుపతి వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు, కె.రమేష్, వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల యజమాన్య సభ్యులు యం.నేతాజీ ఉపాద్యాయులు హరిబాబు, శంకరరావు, విశాలాక్షి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు ఇప్పించండి బాబూ..

గ్రీవెన్స్‌లో వృద్ధులు, వితంతువుల వేడుకోలు

విశాలాంధ్ర-విజయనగరం : తమకు అన్ని అర్హతలు ఉన్నా ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయడం లేదని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వృద్ధులు వితంతువులు సోమవారం గ్రీవెన్స్‌లో అధికారులకు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం స్పౌజ్ కోటాకింద కొన్ని పింఛన్లును మంజూరు చేసేందుకు జాబితాలను ఇప్పటికే ఆయా సచివాలయాలకు పంపించడం జరిగింది. జాబితాలలో తమ పేర్లు లేకపోవడంతో అనేకమంది అర్హులు సోమవారం గ్రీవెన్స్‌కు వచ్చారు. తన భర్త రెండేళ్ళ క్రితం మరణించాడని జామిమండలంలోని రామయ్యపాలెంకు చెందిన నిమ్మకాయల చందారి అనే వితంతువు మొరపెట్టుకుంది. అలాగే అదే గ్రామానికి చెందిన నిమ్మకాయల రమణమ్మ తన భర్త ఏడాదిక్రితం మరణించినా పింఛన్ మంజూరు చేయలేదని వాపోయారు. జామికి చెందిన అచ్చయమ్మ అనే వృద్ధురాలు భర్తకు పింఛన్ వచ్చేది. ఆయన మరణాంతరం తనకు ఇవ్వాలని ఈవృద్ధురాలు ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. నిరుపేద అయినా ఆమె పింఛన్‌పైనే ఆధార పడే పరిస్థితి నెలకొంది. ఇలా అనేకమంది గ్రీవెన్స్‌లో కన్నీరు పెట్టుకోవడం జరిగింది.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి తేజస్విని, కే మౌనిక మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఆరు సంవత్సరాల పూర్తి చేసుకున్న సి హెచ్ ఓ లను రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహ కాలను క్రమబద్ధీకరించాలన్నారు. ఈపీఎఫ్ఓ పునర్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని ,ఇంక్రిమెంట్ ట్రాన్సుర్ పితృత్వ సెలవులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, విజయలక్ష్మి, హరీష్, వి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఆంధ్ర ఎస్సై కె.సీతారాం



విశాలాంధ్ర-మెంటాడ : మండలలోని మెంటాడ హైస్కూ మైదానంలో వేసవి శిక్షణ శిబిరం ఉచితంగా నిర్వహించబడునని ఆంధ్ర ఎస్సై కె.సీతారాం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం రెండు పూటలా నిర్వహించబడునని, వ్యాయామ ఉపాద్యాయుడు శ్రీనివాసరావు చిత్రలేఖన ఉపాద్యాయుడు వెంకటరమణ సౌజన్యంతో జరిగే ఈ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే క్రీడలు చిత్రలేఖను చేతివ్రాత యోగ మెడిటేషన్ ఎంతో అవసరమని అన్నారు. సెలవుల్లో విద్యార్థులు కాలీ సమయాన్ని వృధా చేయకుండా ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. సెలవు దినాల్లో కూడా శిక్షణ శిబిరం నిర్వహిస్తూ విద్యార్థులకు మానసిక శారీరిక అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు చిత్రలేఖనం ఉపాధ్యాయుడు వెంకటరమణ ఆయన అభినందించారు.

శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం రూ.3, 02,763

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం 3 02,7 63 రూపాయలు లభించినట్లు దేవాదాయ శాఖ ఈవో బి శ్రీనివాసరావు సోమవారం నాడు విలేకరులకు తెలిపారు. ఈ ఏడాది మార్చి 5 నుండి ఏప్రిల్ 28 వరకు అమ్మవారి ఆలయంలో ఉండ లెక్కించగా ఈ ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు. ఎం.వంశీ లక్ష్మి, కార్యనిర్వహణాధికారి, శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి గ్రూపు దేవాలయములు, విజయనగరం వారి సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.మంగ, కానిస్టేబుల్, చీపురుపల్లి, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి. నాగరాజు పొట్నూరు.త్రినాథ్ , భక్తులు మరియు గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.